క్లుప్తంగా

'చలో ఢిల్లీ' విజయవంతం చేయాలి

మిర్యాలగూడ టౌన్ : దళితుల రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం డిసెంబర్ 4న చేపట్టిన 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర నేత రెమడాల పరశురాములు, జిల్లా నేత కొడిరెక్క మల్లయ్య అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పోరాడి సాధించుకున్న ఎస్సీ, ఎస్టీ జాతీయ, రాష్ట్ర కమిషన్ పాలకుల చేతిలో కీలుబొమ్మగా మారిందన్నారు. జనాభా దామాషా ఆధారంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టానికి నిధులు కేటాయించి వారి అభ్యున్నతికి మాత్రమే ఖర్చు చేయాలన్నారు. అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అఖిల భారత కమిటీల పిలుపు మేరకు కోటి సంతకాలను రాష్ట్రపతికి ఇవ్వడానికి డిసెంబరు 4న చేపట్టిన 'చలో ఢిల్లీ'కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తరలిరావాలని పిలుపు నిచ్చారు.

విద్యాప్రమాణాల గణనకే సేస్ పరీక్ష


పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంఈఓ

గుర్రంపోడు : విద్యాప్రమాణాల గణనకే ఎంపిక చేసిన పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్రస్థాయి సామర్థ్య పరీక్ష(సేస్)ను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి తరి రాము అన్నారు. శుక్రవారం మండలంలో పిట్టలగూడెం, చామలేడు, తేనపల్లి, గుర్రంపోడు పాఠశాలల్లో సేస్ పరీక్షాకేంద్రాలను తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పి. గీత, యాదగిరి, సీఆర్పీలు పాల్గొన్నారు.

ముకుందాపురం వాసికి డాక్టరేట్


డాక్టరేట్ పట్టా అందుకున్న సైదయ్య

నిడమనూరు : మండలంలోని ముకందాపురానికి చెందిన సలికంటి సైదయ్యకు ఉస్మానియా యూనివర్సిటీ వృక్షశాస్త్రంలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రదానం చేసింది. ముకుందపురంలోని శాంతికేతన్ జూనియర్ కాలేజీలో అధ్యాపకుడిగా చేస్తున్న సైదయ్య వృక్షశాస్త్రంలో డా. కరుణాకర్ రెడ్డి సమక్షంలో టైలోపొర ఇండికా అనే మొక్కపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఓయూ 87 శ్నాతకోత్సవం సందర్భంగా సైదయ్యకు గవర్నర్ తమిళి, ఆడాబ్ చైర్మన్ శాంతన్ నారాయణ, ఓయూ వీసీ రవీందర్‌ల సమక్షంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. డాక్టరేట్ సాధించడంపై అధ్యాపకులు, కుటుంబ సభ్యులు ఆయనను అభినందించారు.

సాగర్ జలాశయంలో చేపపిల్లల విడుదల

నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్ జలాశయంలో తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం దయ్యాలగండి వద్ద కృష్ణానది జలాశయం తీరంలో చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ ఫీల్డ్‌అసిస్టెంట్ మధు మాట్లాడుతూ బొచ్చ, రవ్వా, మోసు రకాలకు చెందిన 27లక్షల చేప పిల్లలను కృష్ణానదిలో వదిలన్నట్లు తెలిపారు. మొదటి విడతగా శుక్రవారం 5లక్షల చేపపిల్లలను వదిలామని మరో రెండు రోజుల పాటు మొత్తం 27లక్షల చేపపిల్లలను వదులుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రమణ, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, సంఘం సభ్యులు కిషోర్, ప్రసాద్, మల్లిఖార్జున్, తాతారావు, వెంకటేశ్, లక్ష్మీ పాల్గొన్నారు.

ఆవు దాడిలో మహిళ దుర్మరణం


అంబాలి (ఫైల్)

కొండమల్లేపల్లి : ఓ మహిళపై ఆవు దాడి చేయడంతో దుర్మరణం చెందిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం .. మండలంలోని వద్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని కారోబార్‌తండాకు చెందిన నేనావత్ అంబాలి(52) రోజుమాదిరిగా తన పశువుల మందను పొలానికి తీసుకెళ్లింది. ఆ మందలోని ఓ ఆవు రెండు రోజుల క్రితం దూడకు జన్మనిచ్చింది. శుక్రవారం అంబాలి దూడను పట్టుకునే క్రమంలో పక్కనే ఉన్న ఆవు బలంగా పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు.

నామినేషన్ల స్వీకరణ షురూ


మిర్యాలగూడ : స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న ఉషానాయక్


నిడమనూరు : నామినేషన్ దాఖలు చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి గాదె సైదిరెడ్డి

- తొలి రోజు మిర్యాలగూడలో రెండు, నాగార్జునసాగర్‌లో ఒకటి దాఖలు, దేవరకొండలో నిల్
- ఆర్‌ఓ కార్యాలయాల వద్ద పటిష్ట బందోబస్తు

మిర్యాలగూడ : ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు గాను శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్ మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ చెన్నయ్య జారీ చేశారు. అనంతరం నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. నామినేషన్ల స్వీకరణ ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు సమయం ఉండడంతో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఇద్దరు అభ్యరర్థులు తమ నామినేషన్‌ను దాఖలు చేశారు. తొలి నామినేషన్ మల్లిడి వెంకట్రాంరెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా, రెండో నామినేషన్ ధనావత్ ఉషానాయక్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను ఆర్డీఓ చెన్నయ్యకు అందజేశారు. దీంతో తొలి రోజు మిర్యాలగూడ నియోజకవర్గానికి రెండు నామినేషన్లు దాఖలైనట్లు ఆర్‌ఓ తెలిపారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కావడంతో ఆర్‌ఓ కార్యాలయానికి ఇరువైపులా భారీ పోలీసు బందోబస్తును డీఎస్పీ వెంకటగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వంద మీటర్ల దూరంలో భారీకేడ్లను ఏర్పాటు చేసి ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు వాహనాలను దారి మళ్లించారు. ఆర్‌ఓ కార్యాలయం వద్ద అసిస్టెంట్ ఆర్‌వో హరిబాబు, సీఐలు రాఘవేందర్, నరసింహారావు, సత్యనారాయణ, ఎస్ఐలు నరసింహులు, శివతేజ, శ్రీనునాయక్, తబిత, రాంబాబు, కృష్ణయ్య, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున సాగర్‌లో..

నిడమనూరు : నామినేషన్ల స్వీకరణ మొదటి రోజు శుక్రవారం నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక నామినేషన్ దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి(ఆర్‌ఓ) శ్రీనివాస్ తెలిపారు. మొదటి రోజు స్వతంత్ర అభ్యర్థిగా అనుములకు చెందిన గాదె సైదిరెడ్డి మాత్రమే నామినేషన్ వేశారని తెలిపారు. అభ్యర్థులకు నామినేషన్ విషయంలో అనుమానాలు నివృత్తి చేయడానికి హెల్ప్ డెస్క్ సాయం తీసుకోవచ్చని ఆయన తెలిపారు. నామినేషన్ కేంద్రం వద్ద ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు, 6మంది ఎస్ఐలు , 50 మంది పోలీస్ సిబ్బంది భద్రత ఉన్నందని, కేంద్రం నుంచి వంద మీటర్ల పరిధిలో సీసీ కెమరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిడమనూరు తహసీల్దార్, సహాయ రిటర్నింగ్ ఆఫీసర్ జే కృష్ణయ్య పాల్గొన్నారు.

దేవరకొండలో..

దేవరకొండ : నామినేషన్ల స్వీకరణ మొదటి రోజు శుక్రవారం దేవరకొండలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ కార్యాలయంలో అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రాంరభించారు. మొదటి రోజు నియోజకవర్గం నుండి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని దేవరకొండ ఆర్‌ఓ, ఆర్డీఓ శ్రీరాములు తెలిపారు. ఆర్డీఓ కార్యాలయం నుండి వంద మీటర్ల వరకు బారికేడ్లు ఏర్పాటు చేసి ఆ దారి గుండా రాకపోకలను అధికారులు దారి మళ్లించారు. నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో ఆర్డీఓ కార్యాలయం వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

బీఆర్‌ఎస్ గెలిస్తేనే గ్రామాల అభివృద్ధి


చిల్లాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావు


ప్రచారంలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

- మిర్యాలగూడ బీఆర్‌ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావు

మిర్యాలగూడ : నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి రాష్ట్రంలో మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని వాటర్‌ట్యాంక్‌తండా, భాగ్యతండా, చిల్లాపురం, కుంటకిందితండా, ఐలాపురం, కుర్యాతండా, టీక్యాతండా, జంకుతండా, వెంకటాద్రిపాలెం, శ్రీనివాస్‌నగర్, దుబ్బతండా తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ సరళహనుమంతరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, నాయకులు ఏడుకొండలు, సైదులుయాదవ్, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించండి


చింతపల్లి : బీఆర్‌ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

చందంపేట : అభివృద్ధిని కొనసాగించేందుకు మరోసారి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలని దేవరకొండ బీఆర్‌ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార అన్నారు. శుక్రవారం మండలంలోనిమ్మాపురం, పలుగుతండా, జోడుబాయితండా, చర్లతండా, పందిరిగుండుతండా, ధర్మరేఖ్యతండాలలో ఆయన విస్తత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సుధీర్‌రెడ్డి, ఎంపీపీ పద్మహన్మనాయక్, జెడ్పీటీసీ బాలునాయక్, సర్పంచ్ కేశవులు, తిరుపతయ్య, ముత్యాలమ్మరాములు పాల్గొన్నారు.

చింతపల్లి : మండల పరిధిలోని పోలేపల్లిరాంనగర్, ఎర్రమట్టితండా, నెల్వలపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, గిరిధర్, రాములుగౌడ్, మల్లేశ్, పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలోని కాచరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వాంకుణావత్ చెన్నానాయక్ తన అనుచరులతో కలిసి శుక్రవారం దేవరకొండ బీఆర్‌ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీల్యానాయక్, సుధీర్‌రెడ్డి, ఎంపీపీ పద్మహన్మానాయక్, జెడ్పీటీసీ బాలునాయక్, తిరుపతయ్య, సర్పంచ్ నాగునాయక్, పాల్గొన్నారు.

కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

గుర్రంపోడు : బీజేపీ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి శుక్రవారం మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ గోపాల్‌రెడ్డికి గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. మండలంలోని పాశం వారిగూడెం సర్పంచ్ పాశం అలివేలమ్మ , బీజేపీ కిసాన్ మోర్చా నాయకుడు మేకల నాగిరెడ్డి, పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సాదం సంపత్ కుమార్ పాల్గొన్నారు.


మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న పాశం గోపాల్‌రెడ్డి

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం


హాలియా : గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి భగత్


గుర్రంపోడు : అభ్యర్థి భగత్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

హాలియా : బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం నాగార్జునసాగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి భగత్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. శుక్రవారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిడమనూరు మండలంలోని రాజన్నగూడెం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే నోముల భగత్, ట్రైకార్ చైర్మన్, ఎన్నికల ఇన్‌చార్జ్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు పార్టీలో చేరిన వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పాక పాపయ్య, మండల మైనార్టీ నాయకులు ఎస్‌కె షరీఫ్‌తో పాటు మరికొంత మంది ఉన్నారు. అనంతరం వారు మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ పెద్దులు, మాజీ మార్కెట్ చైర్మన్ మండలి చిన లింగయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ రామలింగయ్య, నందికొండవారిగూడెం సర్పంచ్ జానయ్య, చిల్కాపురం సర్పంచ్ ముత్తయ్య, నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్, రవీందర్, గోవింద్, నాగరాజు పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని రాగడప గ్రామానికి చెందిన 20 కాంగ్రెస్ కుటుంబాలు, అంజనపల్లి గ్రామానికి చెందిన 10 కాంగ్రెస్ కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి అభ్యర్థి భగత్ సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరాయి. పార్టీలో చేరిన వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రవి, సుందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : నియోజకవర్గ అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి నోముల భగత్‌ను గెలిపించాలని టీఆర్‌ఎస్‌వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రవినాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీటీసీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన టీఆర్‌ఎస్‌వీ మండల ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు తరి వెంకటయ్య, జిల్లా కొండల్, ఆంజనేయులు, తరుణ్, సైదులు, గణేష్, రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


చింతపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు


కొండమల్లేపల్లి : బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు

చింతపల్లి : రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ దేవరకొండ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, సదానందం, శ్రీనివాస్, నర్సింహా, రియాజ్, రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి పరిధిలోని దోనియాల గ్రామం, కొండమల్లేపల్లిలోని దుర్గానగర్ కాలనీకి, అంబేద్కర్ కాలనీలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్, బీజేపీ నుంచి దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా బాలునాయక్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్‌రెడ్డి, ఎంపీపీ రేఖరెడ్డి, ఎంఏ.ఖైసర్‌ఖాన్, ఎంపీటీసీ జగన్‌నాయక్, మంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, కేటీఆర్ మాయమాటలు నమ్మొద్దు

- మాజీ మంత్రి జానారెడ్డి


త్రిపురారం : పెద్దదేవులపల్లిలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి

త్రిపురారం: కేసీఆర్, కేటీఆర్ మాయ మాటలను నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని, కాంగ్రెస్ పార్టీ ప్రతి హామీని నెరవేరుస్తుందని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన దివంగత నేత చలకుర్తి మాజీ ఎమ్మెల్యే గుండెబోయిన రాంమూర్తి యాదవ్ కుమారుడు నగేష్ యాదవ్, పెద్దదేవులపల్లి ఎంపీటీసీ అంబటి రాము, అంబటి సైదులు(వార్డు మెంబర్)తో పాటుగా సుమారు 500 కుటుంబాల బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి జానారెడ్డి, సాగర్ ఎమ్మెల్యే అభ్యర్థి జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు మాధవి, ఎంపీపీ పాండమ్మ, మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, భాస్కర్ నాయక్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, నరేష్. విజయభాస్కర్, సూరయ్య, పీబీ రవి, సంతోష్, కృష్ణ, సైదులు, ఖలీల్, సైదులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి న్యాయవాది మోహన్‌రెడ్డి

నిడమనూరు ప్రాంతానికి చెందిన సీనియర్ న్యాయవాది, నల్లగొండ జిల్లా లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు మేడ మోహన్ రెడ్డి శుక్రవారం మండలంలోని పెద్ద దేవులపల్లి గ్రామంలో దివంగత నేత గుండెబోయిన రాంమూర్తి యాదవ్ నివాసంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్‌లో చేరారు. మోహన్‌రెడ్డికి జానారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హాలియా : అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు శుక్రవారం మాజీ మంత్రి జానారెడ్డి, అభ్యర్థి జయవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరాయి. వారికి వారు కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నాగార్జున సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. శిల్గాపురం, సీతల్‌తండా, ధన్‌సింగ్ తండాల నుంచి పలు కుటుంబాలు బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారికి జైవీర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం డోర్ పోస్టర్లను ఆవిష్కరించారు.

నిడమనూరు: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ యువ నేత పగిల్ల శివతో పాటు యువకులు శుక్రవారం కుందూరు జానారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మండలంలోని తుమ్మడంలో సోమోరిగూడెంకు చెందని బీఆర్‌ఎస్ నాయకుడు పురుషోత్తంరెడ్డి, రేగులగడ్డకు చెందిన మాజీ ఎంపీటీసీ లాల్‌సింగ్, మాజీ ఉప సర్పంచ్ మంగ్యానాయక్ శ్రీనులతో పాటు 25 కుటంబాలు జానారెడ్డి, జైవీర్‌రెడ్డి సమక్షంలో చేరాయి. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మాడ్గులపల్లి : మండలంలోని పెద్ద దేవులపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు గోపాలక్రిష్టారెడ్డి శుక్రవారం జానారెడ్డి సమక్షంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

త్రిపురారం : ఎమ్మెల్యేగా జానారెడ్డి తనయుడు కుందూరు జైవీర్‌రెడ్డిని అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ పాండమ్మ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

పెద్దవూర: నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంకణాల నివేదితారెడ్డి గెలుపే లక్ష్యంగా బేషజాలను వదిలి కలిసికట్టుగా పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ నాయకులు తీర్మానించారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు కృష్ణ, సరేష్, దేవ్ సింగ్‌నాయక్, శంకర్‌నాయక్, శ్రీను, తిరుపతయ్య, బద్రి, వెంకటయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక


విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

హాలియా : అండర్-17 స్కూల్ గేమ్స్ నెట్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు స్థానిక లక్ష్య హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. పాఠశాలకు చెందిన ఎస్ సాత్విక్, ఎల్ మధుబాబు, జి. వినూత్న, ఎల్ దీపిక ఈనెల 1న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్కూల్ గేమ్స్ నెట్ బాల్ సెలక్షన్స్ నిర్వహించారని, ఈ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని క్రీడల్లో చక్కటి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఖమ్మంలో నిర్వహించే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు నర్మనేని సతీష్, నాగేండ్ల విజయబాస్కర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు అనుముల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి రవి అభినందించారు.

సమస్యల పరిష్కారానికి కృషి


డీఈకి వినతి పత్రాన్ని అందజేస్తున్న కాలనీవాసులు

మిర్యాలగూడ టౌన్ : విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారనికి తన వంతు కృషి చేస్తానని విద్యుత్ డీఈ ఐతగాని వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం విద్యుత్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో 23 దరఖాస్తులు రాగా వీటిలో ఆరు సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను పూర్తి స్థాయిలో పరిశీలించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. తాళ్లగడ్డలో 11కేవీ విద్యుత్ తీగలు గృహాలపై నుంచి వెళ్తున్నాయని జనాతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎండి ఇస్మాయిల్ డీఈకి వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని డీఈ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యుత్ ఏడీఈ కోడిరెక్క రవికుమార్, విద్యుత్ అధికారులు కిషన్‌లాల్, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నిషిత, జాన్, బాబురావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, అబ్దుల్లా, శ్రీనునాయక్, మణిదీప్, రవీందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి


రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

పెద్దవూర : పంటల సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిస్తేనే లాభాల బాటలో పయనించవచ్చునని మండల వ్యవసాయ అధికారి కె.సందీప్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయం విద్యార్థులు ఉద్యాన పంటల సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. పంటలసాగులో రసాయన ఎరువుల వాడకంతో దుష్ప్రభవాలతో పాటు భూమి సారం తగ్గుతుందని, రైతుకు పెట్టుబడి ఎక్కువ అవుతుందని తెలిపారు. సేంద్రీయ ఎరువుల వాడకాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆసిఫ్, చందన్, అరిజిత్, ఆయూష్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రం ఆవిష్కరణ


మిర్యాలగూడ టౌన్: కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభ ప్రచార కరపత్రాన్ని శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ ఇన్‌చార్జ్ మచ్చ ఏడుకొండలు, ఎమ్మాపెస్‌జిల్లా కార్యదర్శి సంద్ర నాగరాజు మాట్లాడుతూ ఈ సభకు భారీగా ప్రజలను తరలించేందుకు ఈనెల 5న మందకృష్ణమాదిగ రథయాత్ర మిర్యాలగూడరకు వస్తున్నందున సన్నాహక సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక కార్యదర్శి మధు మాదిగ, మండల అధ్యక్షులు గంధం సాల్మన్ మాదిగ, అడవిదేవులపల్లి మండల అధ్యక్షులు ఇంజమూరి సైదులు మాదిగ, రాము, సైదులు, రామకృష్ణ, సత్యనారాయణ, పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ఈనెల 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గ పరిశీలకులు ఆడెపు నాగార్జున, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోతం సహదేవుడు కోరారు. శుక్రవారం కండమల్లేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మండల ఇన్‌చార్జ్ అందుగుల తిరుపతయ్య, సర్పంచ్ గద్దం శ్రీరాములు, నాయకులు ఎల్లయ్య, కృష్ణయ్య, విజయ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో మద్యం పట్టివేత

మిర్యాలగూడ టౌన్ : అసెంబ్లీ ఎన్నికల్లో నేపథ్యంలో రైల్వే పోలీసులు స్టేషన్‌లో శుక్రవారం రాత్రి తనిఖీలు చేపట్టగా ఒక వ్యక్తి వద్ద నుంచి 19మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే ఎస్‌ఐలు జీపికే రెడ్డి, కె.సాలమ్మ తెలిపారు. మిర్యాలగూడ నుంచి మాచర్లకు ఆ మద్యాన్ని తరలిస్తుండగా రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో ఈ బాటిళ్లు పట్టుకున్నట్లు వారు తెలిపారు. ఈ పట్టుబడిన బాటిళ్లను నల్లగొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో రైల్వే పోలీసులు పి. వెంకన్న, పి మౌలాలీలతో పాటు గుంటూరు రైల్వే పోలీసులు తదితరులున్నారు.